

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
1997 దీపావళి
ప్రత్యేక సంచిక

■ ప్రవాసాంధ్ర
రచయిత కథ

# ◆ రెండో ఒట్టు

శ్రావణ్ సిటీకి వెళ్లాడు [illegible] ముగించుకుని బంధువుల ఇంటికి వెళ్లాడు. తలుపుకి తాళం వేసి ఉంది. పొరుగింటిలో వాకబుచేస్తే వాళ్లంతా పెళ్లికి వెళ్లారని తెలిసింది. తన ట్రెయిను రాత్రి 12గంటలకు. అంతవరకు గడపడం ఎలా అని ఆలోచిస్తున్న శ్రావణ్‌కి ఎదురుగా సినిమా పోస్టరు కన్పించింది. తన అభిమాన హీరోయిన్ నటించిన సినిమా ఆడుతోంది. థియేటరు పేరు చూసాడు. అక్కడికి దగ్గరలోనే ఉందని గబాగబా నడిచి వెళ్లాడు. జనం.. .జనం...బెల్లంమీద చీమల్లా ఉన్నారు. టికెట్స్ కౌంటరు . క్లోజయిపోయింది. బ్లాకులో టికెట్స్ అమ్ముతున్నట్లుంది.

"ఎయిటీన్ థర్టీ...ఎయిటీన్ థర్టీ".. ప్రక్కనుండి ఒకడు గుసగుసలాడ్తున్నట్లు వెళ్లాడు. శ్రావణ్‌లోని వివేకం అంతతేలిగ్గా ఒవ్వకోలేదు. కాని సినీతార సితార గుర్తొచ్చింది. అలిచిప్పల్లాంటి కళ్లు, శంఖం లాంటి మెడ, దానికి దిగువగా పెద్ద పెద్ద బిందెల్లాంటి రొమ్ములు. అసలు ఆ బరువుకి ఆమె సన్నటి నడుము ఎలా నిలువగలిగింది అన్న ఆలోచన శ్రావణ్‌లోని వివేకాన్ని ఒక మొట్టికాయ మొత్తింది. వివేకం ఓడిపోయి, వికారం గెలిచింది. మన్మథుడి సూటి బాణం గుండెలో గుచ్చుకొంది. ముప్పయి రూపాయలు చేతలు మారాయి. బాల్కనీ టికెట్ శ్రావణ్ చేతిలోకి వచ్చింది. ఒక టీ తాగి, కిళ్లీ బిగించి సితార అందాలు జుఱ్ఱు కొందామని ధృడ నిశ్చయానికి వచ్చి కదలబోయాడు. అంతలో అతని దృష్టి మరో పోస్టరు మీదకి మళ్లింది. అది ఆరోజే విడుదలయిన ఫైటింగ్ పిక్చరు. దూరాన మరో హోర్డింగు. దానిమీద సితార రమ్మని పిలుస్తున్నట్లుంది. అర్ధంగాక ఒక వ్యక్తిని అడిగాడు. ఒకే కాంపౌండులో రెండు సినిమా థియేటర్లున్నాయి. శ్రావణ్ తొందరపాటులో ఫైటింగు పిక్చరు టికెట్ కొనేసాడు. ఆత్రుతగా ప్రక్క థియేటరుకి వెళ్లి చూసాడు. ఇంకా టిక్కెట్స్ ఇస్తున్నారు. అప్పటికే సందేహం తీరక బుకింగ్ కౌంటరులో అడిగాడు. సినీతార సితార శృంగారాలు కొనుక్కునే చోటు అదే. వడివడిగా నడుచుకొని ప్రక్కథియేటరుకి వచ్చాడు. ముందు కొన్న టికెట్ వదిలించుకోవాలి. తనకు టికెట్ అమ్మిన బ్లాక్‌మార్కెటీరు టిక్కెట్స్ అమ్మకం పూర్తిచేసి వెళ్లిపోయినట్లున్నాడు. కనుచూపుమేరా ఎక్కడా లేడు. షోకి టైమ్ కావస్తోంది. ఆత్రుత బి.పి లాగా పెరిగిపోతుంది.

ఇంతలో ఒక జంట వచ్చింది.

'టికెట్స్ కావాలా'

అడిగాడు శ్రావణ్.

'ఎన్ని ఉన్నాయన్నాడు' భర్త.



'ఒకటి' అన్నాడు బితుకగా.

'రెండు టికెట్స్ కావాలి' ఆపాటి తెలీదు చీదరగా మొహం పెట్టి. శ్రావణ్ సగం సిగ్గుతో చచ్చిపోయాడు. బెల్ మ్రోగింది. శ్రావణ్‌లోని తొందర తోసుకువస్తోంది. వస్తున్న ఒక అగంతకుడికి

'టికెట్ కావాలా సార్! ఒకటే ఉంది' యీసారి ముందు జాగ్రత్తతో తెలివిగా మాట్లాడాననుకున్నాడు.

'ఎంత' అన్నాడు ఆ వ్యక్తి.

'ముప్పయి రూపాయలు' అన్నాడు శ్రావణ్. సితారని చూసే తొందరలో ఉన్నాడు. లేటయిపోతే పాట ఆరంభమయిపోవచ్చు. పాటలో ఆమె హొయలు, బిగుతైన తొడలు మిస్సయి పోయే ప్రమాదం ఉంది.

'ముప్పయి రూపాయలా' ఇంకా ఆ మనిషి నోట్లు తియ్యకుండా సాగదీస్తుంటే శ్రావణ్‌కి కోపం ఉవ్వెత్తున వచ్చింది. అయినా కోపాన్ని దిగమింగుకొని

'పోని! పాతిక యిచ్చేయండి' అన్నాడు.

ఆ వ్యక్తి టికెట్ తీసుకుని చూసాడు.

'పద్దెనిమిది రూపాయల టికెట్ పాతిక రూపాయలకు అమ్ముతావా! బుద్ధి లేదూ వెధవ అన్నట్లనిపించింది.

'మిగతా చోట్ల ముప్పయి రూపాయలు' శ్రావణ్ దృష్టి సితార హోర్డింగ్ మీదనే ఫిక్సయి కూచుంది. డబ్బు కోసం చెయ్యి చాపాడు. డబ్బుకి బదులు మరో బలమైన హస్తం చేతిని పట్టుకుంది.

'బ్లాక్ మార్కెట్ చేస్తావా! బద్మాష్ మరో కొత్త మనిషి శ్రావణ్ ముందు ప్రత్యక్షమయ్యాడు. చెయ్యి విదిలించుకోబోయాడు. ఆ పెనుగులాటలో అవల వ్యక్తి బుగ్గ మీద రిస్టు వాచీ గీరుకుపోయి, షర్టు బొత్తాం ఊడిపోయింది. మఫ్టీలో వున్న పోలీసు రెచ్చిపోయాడు. జనంకి టికెట్ లేని సినిమా దొరికింది. శ్రావణ్ బిత్తరపోయాడు. అదే చాలు పోలీసోడికి ఆ మనిషి వీక్‌నెస్ కనిపెట్టేసి

'పద రాస్కెల్! స్టేషన్‌కి' అని తోసుకుపోతున్నాడు. శ్రావణ్ వెళ్తూ వెళ్తూ చూసాడు. తను టికెట్ అమ్మబోయన వ్యక్తి తన బంధువుల పొరుగింటాయన.

ఆ రాత్రళ్లు లాకప్‌లో ఉన్న తర్వాత జేబులోని పైకం అంతా పోలీషర్పణం అయిన తర్వాత బయట పడ్డాడు శ్రావణ్. అప్పడే స్టేషనులోకి అడుగెట్టారు బంధువు, అతని పొరుగింటాయన. వాళ్ళు చూసిన చూపులకు సగం చచ్చిన శ్రావణ్, పూర్తిగా చచ్చిపోయాడు.

ఈసారి సిటీకి వస్తే సినిమాకి వెళ్ళకూడదని, ఒకవేళ సినిమాకి గాని వెళ్ళడం తటస్థిస్తే సితార నటించిన చిత్రం చూడనని ఒట్టు పెట్టుకున్నాడు శ్రావణ్.

— ఆనందరావు పట్నాయక్